సంక్షేమంలో దేశంలోనే నంబర్1 తెలంగాణ

పాలకవీడు : లబ్ధిదారుకు కల్యాణలక్ష్మి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
- పలు మండలాల్లో అభివృద్ధి పనులు ప్రారంభం

పాలకవీడు, అక్టోబర్ 5 : సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిఅన్నారు. పాలకవీడు మండల కేంద్రంలో రూ.3.50కోట్లతో నిర్మించిన కస్తూర్బా పాఠశాల నూతన భవనాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం 19మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందని తెలిపారు. సీఎం కేసీఆర్ రేయింబవళ్లు కష్టపడుతూ తెలంగాణను అభివృద్ధిలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపారని తెలిపారు. నియోజకవర్గంలో స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి జరగని అభివృద్ధి రూ.4వేల కోట్లతో నాలుగేండ్లలో జరిగిందన్నారు. బీఆర్ఎస్ పనిచేసే ప్రభుత్వమని పేర్కొన్నారు. మండల కేంద్రంలో రూ.3.50కోట్లతో రెండేండ్లలోనే భవనాన్ని పూర్తి చేశామని, రూ.170 కోట్లతో జాన్‌పహాడ్ లిఫ్టు పనులను శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. వచ్చే వేసవి నాటికి నాటికి మండలంలో ప్రతి గ్రామానికీ సాగు నీరు అందిస్తామనాన్నారు. ఎన్నికల వేళ గ్రామాలకు దొంగ నాయకులు వచ్చి మాయమాటలు చెబుతారని ఓటర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పని చేసే నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఎరెడ్ల సత్యనారాయణరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి భూక్యా రవి నాయక్, తాసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీఓ వెంకటాచారి, ఎంఈఓ ఛత్రునాయక్, ఎస్ఐ లింగ య్య, కేజీబీవీ హెచ్ఎం సుజాత, ఎంపీటీసీ వెంకటయ్య, సర్పంచులు వీరారెడ్డి, కృష్ణారెడ్డి నాయకులు వెంకట్ రెడ్డి, షేక్ గౌస్, దాదేఖాన్ సైదిరెడ్డి, జానిరెడ్డి, నాగయ్య, భిక్షం, రమేశ్‌రెడ్డి, సతీశ్, చందూనాయక్, లక్ష్మీనారాయణ, రామారావు, అశోక్‌నాయక్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నేరేడుచర్లలో అభివృద్ధి పనులు ప్రారంభం

నేరేడుచర్ల : సీఎం కేసీఆర్ పాలన దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండలంలోని పెంచికల్‌దిన్న, ఎల్లారం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనాలు, పలు రోడ్లను గురువారం ప్రారంభించారు. బతుకమ్మ చీరలు, స్పోర్ట్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ లకుమళ్ల జ్యోతీభిక్షం, వైస్ ఎంపీపీ లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్‌బాబు, ఎల్లారం సర్పంచ్ విజయలక్ష్మీశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ ఎల్లబోయిన లింగయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సోమగాని మురళి, పీఏసీఎస్ చైర్మన్లు శ్రీకాంత్, శ్రీను, ఎంపీడీఓ శంకరయ్య, ఎంపీఓ విజయకుమారి పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన

మఠంపల్లి : మండలంలోని హనుమంతులగూడెం గ్రామంలో డీఎంఎఫ్‌టీ నిధులు రూ.63లక్షల వ్యయంతో హనుమంతులగూడెం నుంచి చెన్నాయిపాలెం వెళ్లే రోడ్డులో చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ముడావత్ పార్వతీకొండానాయక్, జడ్పీటీసీ జగన్‌నాయక్, సర్పంచులు బారెడ్డి రజితాసీతారాంరెడ్డి, కోలాహలం లక్ష్మీనరసింహరాజు, ఉప సర్పంచ్ బారెడ్డి రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీ బొమ్మకంటి నర్సింహారావు, బీఆర్ఎస్ నాయకులు కోలాహలం కృష్ణంరాజు, గుమ్మడి వీరారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు బారెడ్డి నర్సింహారెడ్డి, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

ప్రమాద బీమా కార్డులు పంపిణీ

నేరేడుచర్ల : నేరేడుచర్ల ఆటో యూనిన్ సభ్యులకు ప్రభుత్వం నుంచి వచ్చిన రూ.5లక్షల ప్రమాద బీమా కార్డులను ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గురువారం పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యేను కార్మికులు శాలువాతో సత్కరించారు.

గరిడేపల్లి కేజీబీవీలో అదనపు తరగతి గదులు ప్రారంభం

గరిడేపల్లి : విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, గుణాత్మక విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, దానిలో భాగంగానే ప్రభుత్వం గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో సకల వసతులు కల్పిస్తున్నదని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు నిర్మించిన అదనపు తరగతి గదులను గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ పెండెం సుజాతా శ్రీనివాస్‌గౌడ్, జడ్పీటీసీ పోరెడ్డి శైలజారవీందర్‌రెడ్డి, సర్పంచ్ టి.సీతరాంరెడ్డి, ఎంపీటీసీ కడియం స్వప్న, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌గౌడ్, ఎంఈఓ పి.ఛత్రునాయక్, పాఠశాల ప్రత్యేకాధికారి వై.శైలజ, బీఆర్ఎస్ నాయకులు గుత్తికొండ వెంకటరమణారెడ్డి, మన్సూర్ అలీ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని కోనాయిగూడెం గ్రామంలో బీటీ రోడ్డు, గ్రామ పంచాయతీ కార్యాలయ భవనం ప్రారంభించడంతో పాటు, బతుకమ్మ చీరలు, క్రీడా సామగ్రిని ఎమ్మెల్యే సైదిరెడ్డి పంపిణీ చేశారు.

మఠంపల్లి : బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ పార్వతీకొండానాయక్, జడ్పీటీసీ జగన్‌నాయక్, సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి

సీఎం కేసీఆర్‌తోనే బతుకమ్మకు పూర్వ వైభవం

- ఎంపీపీ ముడావత్ పార్వతీకొండానాయక్

మఠంపల్లి, అక్టోబర్ 5 : సీఎం కేసీఆర్ పాలనలోనే రాష్ట్రంలో బతుకమ్మ పండుగకు పూర్వ వైభవం వచ్చిందని ఎంపీపీ ముడావత్ పార్వతీ కొండానాయక్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో జడ్పీటీసీ జగన్‌నాయక్, ఎంపీడీఓ జానకిరాములు, సర్పంచ్ మన్నెం శ్రీనివాస్‌రెడ్డితో కలిసి గురువారం బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పిండిప్రోలు రామచంద్రయ్య, వార్డు మెంబర్లు కంటు లక్ష్మయ్య, వల్లపుదాసు సురేశ్, ఎంపీటీసీ సైదమ్మ, కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎల్‌బీనగర్‌లో బతుకమ్మ చీరెల పంపిణీ

గరిడేపల్లి : మండలంలోని ఎల్‌బీనగర్ గ్రామంలో ప్రభుత్వం నుంచి మంజూరైన బతుకమ్మ చీరెలను సర్పంచ్ నలబోలు సక్కుబాయమ్మా నారాయణరెడ్డి, ఎంపీటీసీ కడియం స్వప్నావెంకట్‌రెడ్డి గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగేంద్రబాబు, పలువురు వార్డు సభ్యులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : ఎల్‌బీనగర్‌లో బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ సక్కుబాయమ్మ, ఎంపీటీసీ స్వప్న

బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలి

- పార్టీ మండలాధ్యక్షుడు సూరిశెట్టి బసవయ్య

మేళ్లచెర్వు, అక్టోబర్ 5 : బీఆర్ఎస్ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు సూరిశెట్టి బసవయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండలంలోని రామాపురం గ్రామంలో గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. కార్యకర్తలు పభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఆయన వెంట పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొట్టె నర్సింహారావు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తొలుపునూర్: 9182777638

సమాజానికి దిక్సూచి ఉపాధ్యాయులు

- జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకనారాయణగౌడ్

ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న జడ్పీ వైస్ చైర్మన్ వెంకనారాయణగౌడ్

ఆత్మకూర్.ఎస్, అక్టోబర్ 5 : సమాజానికి దిక్సూచి ఉపాధ్యాయులు అని జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకనారాయణగౌడ్ అన్నారు. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం నిర్వహించిన గురు పూజోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మండల ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం మన ఊరు-మన బడి కార్యక్రమాన్ని నిర్వహించి అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మర్ల స్వర్ణలతాచంద్రారెడ్డి, తాసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీఓ మల్సూర్‌నాయక్, ఎంఈఓ దారాసింగ్, సర్పంచులు వీరారెడ్డి, రవీందర్‌నాయక్, కాంప్లెక్స్ హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, సన్మాన గ్రహీతలు పాల్గొన్నారు.

ట్రాక్టర్ పైనుంచి జారిపడి డ్రైవర్ మృతి

తిరుమలగిరి, అక్టోబర్ 5 : ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ఇంజన్ పై నుంచి జారిపడి డ్రైవర్ మృతి చెందిన ఘటన తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన చీమల కుమార్ (30) ఉదయం ట్రాక్టర్ నడుపుకుంటూ తన వ్యవసాయ క్షేత్రానికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో నందాపురం గ్రామ శివారులో ఇంజిన్ పై నుంచి దిగుతూ ప్రమాదవశాత్తు జారి రోడ్డుపై పడడంతో తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కుమార్‌కు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రసాద్ తెలిపారు.

ఆడబిడ్డలకు దసరా కానుక బతుకమ్మ చీరె

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి
- నల్లగొండ, కనగల్ మండలాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కనగల్‌లోబతుకమ్మ చీరెల పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నల్లగొండ సిటీ, అక్టోబర్ 5 : ఆడబిడ్డలకు రాష్ట్ర ప్రభుత్వం దసరా, బతుకమ్మ పండుగకు అందిస్తున్న కానుక బతుకమ్మ చీరె అని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. కనగల్ మండలం బుడమర్లపల్లి, ఎం.గౌరారం గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవనాలను గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలో రూ.15 లక్షలతో నిర్మించిన అదనపు గదిని గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం మండలకేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో బతుకమ్మ చీరెలు, వివిధ గ్రామాలకు లబ్ధిదారులకు గృహలక్ష్మి ప్రొసీడింగ్స్ పత్రాలు, స్పోర్ట్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనాలు నిర్మించిందన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఎన్ని కుంతంత్రాలు చేసినా నల్లగొండలో గులాబీ జెండా ఎగురడం ఖాయమన్నారు. అలాగే మండలకేంద్రంలో గ్రంథాలయం నిర్మాణానికి మంత్రి కేటీఆర్ ప్రకటించిన నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు చేస్తామని ప్రకటించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ కరీం పాషా, జడ్పీటీసీ చిట్ల వెంకటేశం, ఎంపీడీఓ సోమసుందర్ రెడ్డి, తాసీల్దార్ జ్యోతి, వైస్ ఎంపీపీ రామగిరి శ్రీధర్ రావు , బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు యాదయ్యగౌడ్ ప్రధాన కార్యదర్శి శేఖర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి, దొంతి శ్రీనివాస్, ఎంపీఎం నరహరి,సర్పంచులు కారింగు పార్వతమ్మాజానయ్య గౌడ్, నాగులవంచ సులక్షణ శేఖర్‌రావు,రావు, పీఆర్‌డీఈ నాగయ్య, ఏఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.